3. సూక్ష్మజీవుల ప్రపంచం

శైవలాలు

1. నీటిలో, తడిలో ఉండే సూక్ష్మజీవులు ఎన్ని రకాలు, అవి ఏవి?

జ. 3 రకాలు

1. నీలి ఆకుపచ్చ శైవలాలు 2. ఆకుపచ్చ శైవలాలు 3. గోధుమ వర్ణ శైవలాలు

2. బ్యాక్టీరియాను పోలి ఉండే శైవలాలు?

జ. నీలి ఆకుపచ్చ శైవలాలు

3. ప్రోకారియోట్స్‌కు ఉదాహరణ ?

జ. బ్యాక్టీరియా, నీలి ఆకుపచ్చ శైవలాలు

4. ఆకుపచ్చ శైవలాల్లో ఉండే చలనాంగాలు?

జ. కశాభాలు

5. సముద్రాల్లో ఉండే అతి సూక్ష్మ శైవలం?

జ. డయాటమ్స్(Diatoms)

6. సముద్రంలో తేలుతూ కిరణజన్యసంయోగక్రియ ద్వారా ఆహారాన్ని తయారుచేసుకునే జీవులు ?

జ. డయాటమ్స్

7. ఆకుపచ్చ శైవలానికి ఉదాహరణ ?

జ. క్లామిడోమోనాస్

శిలీంధ్రాలు

8. స్వేచ్ఛగా జీవించే ఏకకణ శిలీంధ్రం?

జ. ఈస్ట్

9. కంటికి కనిపించే శిలీంధ్రం?

జ. కుక్కగొడుగు

10. శిలీంధ్ర తంతువులను ఏమంటారు?

జ. హైఫే(Hyphae)

11. శిలీంధ్రాల్లో పోషణ విధానం?

జ. పూతికాహార పోషణ

12. పెన్సిలిన్ ఉత్పత్తిలో ఉపయోగపడే శిలీంధ్రం?

జ. పెన్సిలియం నొటేటం

13. ఆల్కహాల్ కిణ్వనంలో ప్రముఖ పాత్ర వహించే శిలీంధ్రం?

జ. ఈస్ట్

14. పత్రహరితం లేని వృక్షజాతి?

జ. శిలీంధ్రాలు

ప్రోటోజోవా

15. చలనాన్ని బట్టి ప్రోటోజోవాలు ఎన్ని రకాలు, అవిఏవి?

జ. 3 రకాలు

1. మిధ్యాపాదం – ఉదా।। అమీబా

2. శైలికలు – ఉదా।। పారమీషియం

కశాభాలు – ఉదా।। యూగ్లినా

3. స్థానబద్ధ జీవులు– ఉదా।। వర్టిసెల్లా

16. ఆహార సేకరణకు మాత్రమే ఉపయోగపడే శైలికలు కలిగిన ప్రోటోజోవా ?

జ. వర్టిసెల్లా

17. అననుకూల పరిస్థితుల్లో ప్రోటోజోవాలు ఏర్పరచుకునే నిర్మాణాలు?

జ. సిస్ట్(కోశాలు)

18. ప్రోటోజోవాలు వాటి సంఖ్యను ఏ పద్ధతి ద్వారా వృద్ధి చేసుకుంటాయి?

జ. ద్విదావిచ్ఛిత్తి

19. మానవుడి ఎర్రరక్తకణాల్లో ఉండే మలేరియాను కలుగజేసేది?

జ. ప్లాస్మోడియం

20. మానవుడిలో జిగట విరేచనాలు(అమీబియాసిస్)ను కలుగజేసేది?

జ. ఎంటమీబా హిస్టాలిటికా

21. మానవుడిలో అతి నిద్ర వ్యాధిని కలుగజేసేది?

జ. ట్రిపనోసోమా గాంబియన్సి

22. స్లిప్పర్ ఆకారంలో ఉండే ప్రోటోజోవన్ ?

జ. పారమీషియం

23. కదురు ఆకారంలో ఉండే ప్రోటోజోవన్ ?

జ. యూగ్లీనా